జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం | 21 | ఆగస్టు | 2025 | పేజీలు: 11



2

మహిళల అభ్యున్నతికి
## కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం- ఎమ్మెల్యే టీఆర్ఆర్

భారీ వర్షాల నేపథ్యంలో
## నిండుకుండలా మారిన గండిపేట జలాశయం

జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 ఫీట్లు 3.9 టిఎంసిలు

ప్రస్తుత నీటిమట్టం 1788.60 ఫీట్లు,3.579 టీఎంసీలు


గండిపేట జలాశయం 2 గేట్లు 1 ఫీటు ఎత్తు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన జలమండలి, రెవెన్యూ అధికారులు

జలాశయంకు వస్తున్న వరద ఇన్ ఫ్లో 1200 క్యూసెక్కులు,

ఔట్ ఫ్లో 226 క్యూసెక్కులు

దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

జలాశయం జిఎం సంతోష్ కుమార్,
గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఆగష్టు 20 (ప్రజా జ్యోతి)** గండిపేట జలాశయం దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గండిపేట జలాశయం జిఎం సంతోష్ కుమార్,గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఎక్కువ ప్రాంతం నుండి గండిపేట ( ఉస్మాన్ సాగర్) జలాశ యానికి భారీ ఎత్తున వరద పరావడంతో జలాశయం నిండుకుండలా మారింది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 ఫీట్లు 3.9 టిఎంసిలు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1788.60 ఫీట్లు,3.579 టీఎంసీలుగా ..మిగతా 2లో



రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయలకు
## శంకుస్థాపన
శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా,పరిపాలనకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోగల జిపిఆర్ క్వార్టర్స్ వద్ద బాలాజీ గ్రౌండ్స్ లో శేరిలింగంపల్లి అభివృద్ధికి బాటలు వేస్తూ.. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ..మిగతా 2లో

రాష్ట్ర ప్రజలను
## చల్లగా చూడాలి
కోట మైసమ్మ బోనాల ఉత్సవాల్లో
పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అమ్మవారిని కోరారు.మహేశ్వరం నియోజక వర్గంలోని మహేశ్వరం మండలం మహేశ్వరం గ్రామంలో నిర్వహించిన గడికోట మైసమ్మ బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక ..మిగతా 2లో

ప్రతి ఒక్కరు పరిసరాలను
## పరిశుభ్రంగా ఉంచుకోవాలి
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

17వ డివిజన్ సూర్యోదయ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర



రాజేంద్రనగర్, ఆగష్టు 20 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 1వ డివిజన్ యాదయ్య కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన ..మిగతా 2లో

## రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలి



**మొదటి పేజీ తరువాయి...**

పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా అశేష జనవాహినిగా తరలివచ్చిన భక్తులకు స్వాగతం పలుకుతూ, అందరికీ బోనాల ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోరిన కోరికలను నెరవేరుస్తూ అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అల్లే కుమార్,కర్రోళ్ల చంద్రయ్య, రాజు నాయక్,సుధీర్ గౌడ్, పార్టీ నాయకులు,మహేశ్వరం మండలానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ గణేష్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం- ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ):** వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పొందిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను మరియు సర్టిఫికెట్లను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే,డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. అదేవిధంగా దోమ గ్రామానికి చెందిన మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను ఎమ్మెల్యే అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికై పెద్దపీట వేస్తోందని మరియు అర్హులైన ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### భారీ వర్షాల నేపథ్యంలో నిండుకుండలా మారిన

# గండిపేట జలాశయం

**మొదటి పేజీ తరువాయి...**

ఉంది. వరద ఉత్తుర్తి పెరగడంతో బుధవారం జలాశయం జిఎం సంతోష్ కుమార్, డీజీఎం నరహరి, గండిపేట తహసిల్దార్ శ్రీనివాసరెడ్డిలు గండిపేట జలాశయం 2 గేట్లు 1 ఫీటు ఎత్తు ఎత్తి నీటిని మూసీ నదిలోకి దిగువకు విడుదల చేశారు. జలాశయంకు వస్తున్న వరద ఇన్ ఫ్లో 1200 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 226 క్యూసెక్కులు మూసే నదిలోకి వెళుతుంది.





ఈ సందర్భంగా మాట్లాడుతూ జలాశయం గేట్లు విడుదల చేయడం జరిగింది కాబట్టి మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గండిపేట జలాశయం డీజీఎం నరహరి, హిమాయత్ సాగర్ జలాశయం డిజిఎం గోవింద్ గౌడ్, ఎస్సై మునీందర్, డిప్యూటీ తహసీల్దారు, హైడ్రా అధికారులు, మున్సిపల్ అధికారులు, జలమండలి అధికారులు సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయలకు శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి...**

ఇన్చార్జి మినిస్టర్ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేమ్ నరేందర్ రెడ్డి, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి మంత్రివర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులతో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ స్థాయిలో రిజిస్ట్రార్ భవన సముదాయలు అన్ని హంగులతో చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో సరైన మౌలిక సదుపాయాలు లేక పేద మధ్య తరగతి కుటుంబాల నుండి ప్రతిఒక్కరూ



రిజిస్ట్రార్ ఆఫీస్ కు వస్తే చేదు అనుభవం ఎదురుకోవాల్సిన పరిస్థితులు ఉండేవని వాటిని అధికమించి ప్రజా పాలనలో భాగంగా 5 స్టార్ హోటల్ హోదాలో అన్ని సదుపాయాలతో రిజిస్ట్రేషన్ ఆఫీస్ నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లోపు నిర్మాణ పనులు పూర్తి చేసి రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రారంభించుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి గారు కృషి చేయాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నాయకురాళ్లు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించిన వి జగదీశ్వర్ గౌడ్




**శేరిలింగంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** యువత రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచే నాయకుడు రాజీవ్ గాంధీ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి జగదీశ్వర్ గౌడ్ అని అన్నారు.భారత దేశ 7వ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ పుట్టిన రోజును పురస్కరించుకుని వారి జయంతి సందర్భంగా గంగారాం గ్రామంలో ఉన్న వారి విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,నాయకులతో కలిసి నివాళులు అర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఐటిలో హైదరాబాద్ నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు,మాజీ ప్రధానమంత్రి శ్రీమతి.ఇందిరా గాంధీ హత్య తరువాత,రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయ స్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వారు చేసిన సేవలు ఈరోజు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రణించేలా చేస్తుందని అన్నారు. ఓటింగ్ వయస్సును తగ్గించడం, పంచాయతీ రాజ్,టెలికాం ఐటీ విప్లవం స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి బహుళ జోక్యాల ద్వారా - 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారని,దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు బుధవారం దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కు కుని

నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని,భారత మాజీ ప్రధానమంత్రి. రాజీవ్ గాంధీ గారు దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవలని అన్నారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,మహిళల

అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ సమీక్షా సమావేశం



**కంటోన్మెంట్ /సికింద్రాబాద్ ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ నామాలగుండులోని వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అధ్యక్షతన సంబంధిత ప్రభుత్వ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాలం సందర్భంగా బారీగా వర్షాలు కురుస్తున్నందున ఎలక్ట్రిసిటీ,జల మండలి అధికారు లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవిదంగా రానున్న వినాయక చవితి సందర్భంగా చెట్టు కొమ్మలు తొలగించాలని,విధ్యుత్ తీగలు అడ్డు లేకుండా ఉండేలా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సంబందిత హార్టికల్చర్,ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.డివిజన్ లోని కాలనీలలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని,రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని జిహెచ్ఎంసి, శానిటేషన్ అధికారులను ఆదేశించారు.రోడ్లపై గుంతలు ఏర్పడడం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచి గుంతలు ఏర్పడటం లేదని వాహనదారులు ఇబ్బంది పడుతు న్నారని ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేలా చొరవ తీసుకోవాలని అధికారులకు సూచనలు చేసారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు డివిజన్ లోని పలు సమస్యలపై

ఈ సమీక్ష సమావేశంలో చర్చించా మని,ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఈ కౌశిక్,వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, నవ్య,హార్టి కల్చర్ శాఖ మేనేజర్

చంద్రశేఖర్,ఎలక్ట్రికల్ శాఖ ఎఈ శ్రీకాంత్,శానిటేషన్ సూపర్వైజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ కి. శే రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో లిమాజీ ప్రధాని స్వర్గీయ కి. శే రాజీవ్ గాంధీ  జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుల మల వేసి ఘణ  నివాళుల్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి  . అంనతరం హన్మంతన్న మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో  న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఐ న్ టి యూ సి నాయకులు నర్సింగ్ రావు, మల్లికార్జున్ , శామీర్పేట్ ప్రకాష్ , ఎండి ఉస్మాన్, షఫీ, దుడ్డు రాహుల్, శైలజ, చంద్ర కల మరియు తదితరులు పాల్గొన్నారు.

## దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలనీ సంతకాల సేకరణ

**సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**



**బాలానగర్, ఆగస్ట్ 20 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ లోని దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని దిల్ కుష్ నగర్ ఎస్ వి మోడల్ స్కూల్ దగ్గర సీపీఎం పార్టీ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ 1999 నుండి జీడిమెట్ల బస్ డిపో నుండి చింతల్, పాపిరెడ్డి నగర్, బాల్ రెడ్డి నగర్, పద్మ నగర్ గుండా దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసి బస్ వచ్చేది. గత రెండు సం. ల క్రితం రోడ్ ల మరమ్మతుల పనుల కారణం గా బస్ నిలిపేశారు. సిసి రోడ్ ల పనులు పూర్తి అయి 1సం. అయినా కానీ ఇప్పటి వరకు బస్ లు రావడం లేదు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల డిపో మేనేజర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి సంతకాల సేకరణ రూపంలో నిరసన వ్యక్తం చేశారు. ఆర్టిసి బస్సు దిల్ కుష్ నగర్ కు వచ్చేవరకు ఎర్రజెండా సిపిఐ ఎం ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ, స్థానిక ప్రజలు సువర్ణ, భాగ్య, మాధవి లత, మాబ్జాన్, రమాదేవి, షమీం,ఆగ్జరీ, మున్వర్,పాషా, పాయాజ్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 20(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 డివిజన్ గాజులరామారం పరిధిలోని ఒక్షిత్ హిల్స్ వ్యూ కాలనీ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించి విన్నపించగా రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు కొరకు రూ.55 లక్షల రూపాయలు మంజూరు చేయించి . సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, అమీర్, అఫ్జల్, నరేష్, సోమిరెడ్డి, నాయుడు, విజయ్, కుమార్, అరుణ, సురేందర్ మరియు భారీ సంఖ్యలో కాలిని వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయల కొండ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చంపపేట్ డివిజన్ బైరాములగూడ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల వెంకట్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఈ పూరి బద్రీనాథ్ గుప్తా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ వెంకటేష్ యంజాల సురేష్ ఎడ్ల లక్ష్మణ్ యాదవ్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ నరసింహ రవీందర్ తదితరులు పాల్గొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు




**కేశంపేట ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏ నం శ్రీధర్ రెడ్డి సీనియర్ నాయకులు బిసా కరుణాకర్ రెడ్డి గిరి యాదవ్ విజయ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయ భీమయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# భవన నిర్మాణ వ్యర్థాలతో వాహనదారుల ఇబ్బందులు

### వాహనదారుల అవస్థలు పట్టించుకోని అధికారులు.




**తిరుమలగిరి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయినపల్లి లోని డైమండ్ పాయింట్ చౌరస్తాలో పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేయాల్సిన అధికారులు అవేమి పట్టించుకోకుండా పాడైపోయిన రోడ్డుపై తూతూ మంత్రంగా భవన నిర్మాణ వ్యర్థాలను పోయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత 2రోజులుగా రోడ్డు పక్కగా భవన నిర్మాణ వ్యర్థాలు పడేయడంతో అటుగా వెళుతున్న ద్విచక్ర వాహనదారులు,కార్ల యజమానులు పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేటు ఉద్యోగాలకు,వ్యాపారాలకు వెళ్లే విద్యార్థులు, అధికారులు,ప్రజలు అనేక అవస్థలు పడుతు ఎన్నో వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు.రోడ్లు పాడైపోతే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాల్సిన అధికారులు భవన నిర్మాణ వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పోసి బాధ్యత రహితంగా వ్యవహరించడంతో పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఈ రోడ్డు గుండా నిత్యం పలువురు ప్రభుత్వ అధికారులు ,పాలకులు,నాయకులు వెళ్తు చూస్తు కూడా తమకేమీ పట్టనట్లు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.అసలే వర్షాకాలం ఎక్కడ పడితే అక్కడ పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ఆ గుంతలలో వర్షపు నీళ్ళు నిలిచి ఉండడంతో పలు సందర్భాలలో ప్రమాదాలు జరుగుతున్నాయని ,అలాంటి ప్రమాదాలు నివారించాల్సిన అధికారులే తమకేమీ పట్టనట్లు రోడ్డు పక్కగా భవన నిర్మాణాల వ్యర్థాలు పోయడంతో రోడ్లన్నీ బురదమయంగా మారి వాహనాలు జారిపడే పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక పాలకులు చొరవ చూపి డైమండ్ పాయింట్ చౌరస్తాలో రోడ్డుకు మరమ్మతులు చేపట్టి వాహనదారుల ఇబ్బందులు కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



**తిరుమలగిరి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** భారత మాజీ ప్రధాని రాజీవగాంధీ 81వ జయంతి వేడుకలు న్యూ బోయినపల్లి కంటోన్మెంట్ క్రీడామైదానం వద్ద కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అతి పిన్న వయస్సులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి పేదల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు,బృహత్తర పథకాలు ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేసారని అన్నారు.ఎంతో ప్రతిష్టి చెందిన ఐటి రంగాన్ని భారతదేశంలో అభివృద్ధి చేసి దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశలు కల్పించారని అన్నారు.అదేవిధంగా సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయన యువత కోసం చేసిన సేవలను కొనియాడారు.నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్,ముకేశ్ యాదవ్, సత్యనారాయణ, బచ్చన్ రాజు,వెంకటేష్,సురేస్,వర ప్రసాద్,శశి,కరణ్ సింగ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.



## రాయితీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు

### మండల వ్యవసాయాధికారి రవినాథ్



**యాచారం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** నేటి ఆధునిక కాలంలో వ్యవసాయ రంగంలో ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రాధాన్యత మరింత పెరిగిన నేపథ్యంలో రైతులు రాయితీపై లభించే వ్యవసాయ యంత్ర పరికరాలను పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ తెలిపారు. బుధవారం రవినాథ్ వ్యవసాయ కార్యాలయంలో మాట్లాడారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ యంత్రాలైన బ్యాటరీ, పవర్ పంపులు, కల్టివేటర్లు, కేజ్ వీల్స్, రోటోవేటర్లు, ట్రాక్టర్ తో విత్తనాలు ఎరువులు వేసే డ్రిల్లు, వ్యవసాయ పనిముట్లు రాయితీపై అందుబాటులో ఉన్నట్లు స్పష్టం చేశారు. చిన్న, సన్న కారు, ఎస్సీ, ఎస్టీ మహిళ రైతులకు 50 శాతం రాయితీ, ఇతరులకు 40 శాతం రాయితీపై యంత్ర పరికరాలు లభ్యం కానున్నట్లు చెప్పారు. యంత్ర పరికరాలు అవసరమైన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రైతులు నిర్దేశిత దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ట్రాక్టర్ తో నడిచే పనిముట్లకు ట్రాక్టర్ ఆర్సి లను జత చేసి వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయంలో ఆధునిక వ్యవసాయ యంత్రాలు రైతులకు పని భారాన్ని తగ్గించడంలో దోహదపడతాయన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

## కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్రనగర్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)
ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని మైలార్దేవపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ కాలనీలో లోని గాయత్రి మాత టెంపుల్ ప్రాంతంలోని పరిసర ప్రాంతాల్లో సిసి రోడ్డు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసుల తెలుపడంతో బుధవారం జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ వీలైనంత త్వరగా సీసీ రోడ్లు పనులకు నూతన ఎస్టిమేషన్లు వేసి పనులు త్వరగా ప్రారంభం అయ్యేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తీవాసులు తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కార్పొరేటర్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసిఐ ఎఈ నరసింహ మూర్తి, వర్కింగ్ స్పెక్టర్ రాహుల్, లోకనాథ్, పార్టీ నాయకులు శశిధర్ రెడ్డి, మహేందర్, సాయి, చిన్నయ్య, తన్వీర్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి, శివ, తాజుద్దీన్, మహబూబ్ భాషా, సమీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కు పితృవియోగం

## భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



చేవెళ్ల ఆగస్టు 20(ప్రజా జ్యోతి):
చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దెల చింటుకు పితృవియోగం జరిగింది. ఆయన తండ్రి మద్దెల రామచంద్రయ్య(60) బ్రెన్ డెడ్ తో మంగళవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు భౌతికకాయాన్ని నివాలర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రామచంద్రయ్య అకాల మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్, అత్తెల్లి అనంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ డైరెక్టర్లు గౌండ్ల యాదయ్య, అబ్దుల్ గని, నాయకులు మంగలి యాదగిరి, దేవర కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# పల్లెకు పల్లెకు భాజపా విజయవంతం చేద్దాం

## బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్.



చేవెళ్ల ఆగస్టు 20(ప్రజా జ్యోతి):
పల్లెకు పల్లెకు భాజపా కార్యక్రమం విజయవంతం చేద్దాం అని బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు చేవెళ్ల మండలంలోని చన్ వెళ్లి గ్రామం నుంచి భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గురువారం చేపడుతున్న "పల్లెకు పల్లెకు భాజపా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో పార్టీ శక్తిని పెంచడానికి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి- సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు చెప్పుకొచ్చారు. గ్రామీణ సమస్యలను తెలుసుకోవడం, ప్రజలతో నేరుగా మమేకం కావడం భాజపా లక్ష్యమని చెప్పారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని, ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తేనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని చెప్పారు. అదేవిధంగా శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో మహిళా సమ్మేళనం కార్యక్రమాన్నికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు రానున్న క్రమంలో పెద్ద ఎత్తునా పాల్గొని మహిళా సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# బుద్వేలులో శ్రీశ్రీశ్రీ ఈదమ్మ పోచమ్మ దేవాలయంలో ఘనంగా శంకు పూజ





రాజేంద్రనగర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ, దేవాలయంలో శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సంబంధించిన శంకు పూజ కార్యక్రమాలు బుధవారం, వేద పండితులు శ్రీశ్రీశ్రీ రేవల్ల రాజుశర్మ నిర్వహించారు. ఈ మహోత్తర కార్యక్రమానికి వెసెల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి,దయానంద్, మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిధి జయప్రకాష్,మాజీ కౌన్సిలర్ డేవిడ్ దయానంద్,అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు
రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు లలిత్ వర్రీ,రగడంపల్లి శ్రవణ్,పెండ్యాల శ్రీధర్,రజినీకాంత్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు చుట్టుపక్కల కాలనీలు బస్తిల వాసులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శంకు పూజ అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు



సికింద్రాబాద్ / కంటోన్మెంట్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)
దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలోని రంగ్రేజ్ బజార్ లో యువజన కాంగ్రెస్ నాయకుడు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీ ఉ పాధ్యక్షుడు మహేష్ కుమార్ కరాచే కలిసి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దండుగుల మల్లిఖార్జున్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాం జలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ భారత దేశంలోకి కంప్యూటర్లు, ఐటి రావడంలో ప్రధాన భూమిక దివంగత రాజీవ్ గాంధీ ది అని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని జ్ఞప్తికి తెచ్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు టంక్ శ్రీనివాస్, నోమన్, వినుకుమార్. వినయ్, లెల్ల వెంకట్, రఘు యాదవ్, సంతోష్ దదిచ్, రమేష్, సాధిక్, రహీమ్. ఉషా, నరేష్, సతీష్, శషి, రఘు ముదిరాజ్, మురళి, సురేష్, మోండా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నోములు జయంత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (ప్రజా జ్యోతి) :**
భారత రత్న, మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టిముక్కల వెంకటేశ్వరరావు మూసాపేట్ డివిజన్ లో, కెపిహెచ్బి రాజీవ్ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు.

# అమ్మాయిలు కూడా విద్యను కొనసాగించాలి

**- నాదిర్ చినొయ్**





**సికింద్రాబాద్/కంటోన్మెంట్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :**
ఆర్థిక ఇబ్బందుల కారణంగా అమ్మాయిలు విద్యను మధ్యలో ఆపివేయకుండా వారు కూడా విద్యను కొనసాగించాలనే సదుద్దేశ్యంతో స్కాలర్ షిప్ లను అందచేస్తున్నామని బాయ్ రతన్ బాయి చినొయ్ పార్సీ స్కూల్ ట్రస్టీ నాదిర్ చినొయ్ అన్నారు. మంగళ వారం సికింద్రాబాద్ పార్క్ లేన్ లో గల పార్సీ హై స్కూల్ ఆవరణలో 211 మంది విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.19.5 లక్షల రూపాయలను నర్సరీ నుండి పదవ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇటీవల తండ్రి చనిపోయిన విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ట్రస్ట్ నాదిర్ చినొయ్ మాట్లాడుతూ.... ఆర్థిక పరిస్థితుల కారణంగా పిల్లలు విద్యను మధ్యలో ఆపివేయకుండా ఉండాలని సదుద్దేశంతో ఈ స్కాలర్షిప్ ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధనాచారి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులలో పది మందికి ట్యాబ్ లను కూడా పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో ట్రస్టీలు సామ్ చినొయ్, మెహర్నోష్ చినొయ్, జాంగీర్ చినొయ్, సోమి పటేల్, సీనియర్ ఉపాధ్యాయులు ఎంవివి సత్యనారాయణ ఇతర అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఏసీపి కేపీవీ రాజు**

**గణేష్ ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం**

**విగ్రహాల ప్రతిష్టకై ముందస్తు అనుమతులు తప్పనిసరి**

**ముందస్తు అనుమతులతో పర్యవేక్షణ మరింత సులభం**

**ప్రత్యేక పోర్టల్ లో నిర్వాహకుల వివరాలు నమోదు**

**నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తప్పవు**

**నిర్వాహకులు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి**



**యాచారం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**
గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసులు చెప్పారు. రానున్న వినాయక చవితి పండుగ నేపథ్యంలో పోలీసులు గణేష్ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణపై మండల కేంద్రంలో బుధవారం ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ట నాటి నుంచి నవరాత్రుల అనంతరం నిమజ్జనం వరకు పాటించాల్సిన నియమ నిబంధనలపై నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. ఏసీపి కేపీవి రాజు ఇతరులు మాట్లాడారు. విగ్రహాలు ప్రతిష్టించుకునే వారంతా ముందస్తుగానే పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. ముందస్తు అనుమతులు తీసుకోవడం వల్ల పర్యవేక్షణ మరింత సులభం అవుతుందన్నారు. పోలీసు శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ద్వారా ఉత్సవ నిర్వాహకులు తమ వివరాలను నమోదు చేయవలసి ఉంటుందన్నారు. వానాకాలం దృష్ట్యా మండపాల వద్ద అపరిశుభ్రత లేకుండా రోజు పరిశుభ్రత చర్యలు తీసుకోవాలన్నారు. డిజె సౌండ్ ల కోసమై ముందస్తుగానే అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మండపాల వద్ద విద్యుత్ ఇతర ప్రమాదాలేవీ జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. మండపాల వద్ద నిమజ్జన స్థలాల వద్ద నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. చెరువుల వద్ద మండపాల వద్ద ఏ ప్రమాదాలు వాటిల్లకుండా విగ్రహాలను నిమజ్జనానికి తరలించడంలో ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. నవరాత్రుల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలన్నారు. సమావేశంలో సీఐలు నందీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, ఎంపీడీవో రాధారాణి, ఎంపీఓ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ సాగర్, తదితర అధికారులతో పాటు పలువురు పోలీసులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శివగంగ కాలనీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిధులు మంజూరు**

**కాలనీ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను,మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు**



**రాజేంద్రనగర్, ఆగష్టు 20 (ప్రజా జ్యోతి)**
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డు శివగంగ కాలనీలో రోడ్డు అభివృద్ధి పనుల గురించి 38 లక్షల నిధులు మంజూరు చేసి సాంక్షన్ లెటర్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాలనీవాసులకు అందజేశారు.



గత కొన్ని రోజులకు వర్షాలకు రోడ్లు తీవ్రంగా దెబ్బతినడంతో కాలనీవాసులు సమస్యని స్థానిక నాయకుడు హరీష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ త్వరితగతిన రోడ్డు పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు ఫోన్ లో మాట్లాడి మంజూరు చేయాలని సిఫారసులు లేఖను కాలనీ నాయకులకు అందజేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంకా మిగిలి ఉన్న సమస్యలను విడతల వారీగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శివగంగ కాలనీవాసులు కాలనీకి 38 లక్షల నిధులు కేటాయించడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను, బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్ గౌడ్, హరీష్ గౌడ్,

కాలనీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, వినయ్ కుమార్, విక్రాంత్, ఫిరోజ్, సంతోష్, మధు, కార్తీక్, ప్రశాంత్, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, సునీల్, శివారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జా రాయుళ్ల డేగ కన్ను..



**స్థానికులు భయాందోళనలో బిక్కుబిక్కుమంటున్న వైనం.**

**కోట్ల రూపాయలు పెట్టి కొన్న ప్లాట్ల పై కబ్జారాయుళ్ల ఆగడాలు**

**స్థానిక బడాబాబుల అండతో ప్లాట్ యజమానులపై దౌర్జన్యం?...**

**కాప్రా ఆగష్టు 20 (ప్రజా జ్యోతి)** కాప్రా పరిధిలోని మల్లాపూర్, గోకుల్ నగర్ లో భూమి తనదేనని కోట్ల రూపాయల విలువచేసే భూమిని కొన్నానని ఆవుల చందు మీడియాతో వెల్లడించారు. తనను స్థానిక పోలీసులు, రాజకీయ నాయకులు అనవసరమైన విషయాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మీడియాతో వెల్లడించారు. పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు కలసి తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నారని, ఎన్నిసార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మేడ్చల్ కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీందర్ సాగర్ మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ జిపిఏ తయారుచేసి భూములను కబ్జా చేస్తున్న కబ్జాకోరుల నుండి బాధితులను విముక్తి చేయాలంటూ అధికారులను మీడియా ముఖంగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు. 1968 లో గోకుల్ నగర్ లో 34 ఎకరాలలో 408 ఫ్లాట్లతో లేఔట్ చేయడం జరిగిందన్నారు. స్థానికులు ఆ ఫ్లాట్లను అప్పుడే కొనుగోలు చేయడం జరిగిందని, ఆన్లైన్ లేకపోవడం వల్ల కొన్ని ఫ్లాట్లను సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఇక్కడ కొనుగోలు చేశారని, అందులో 30 ఫ్లాట్ల వరకు మిగిలిపోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఆ రోజుల్లో ఆన్లైన్ లేకపోవడం వల్ల ఆ ఫ్లాట్ల పైన సిపిఐ పార్టీకి చెందిన పలువురు వ్యక్తులు డేగల్లాగా కన్నువేసి కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ ఫ్లాట్లను వీరు ప్రజలను మోసం చేసి, నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి, ఫోర్జరీ సంతకాలతో అక్రమంగా విక్రయిస్తున్నారని అన్నారు. ఈ కబ్జాలకు స్థానికంగా ఉండే మున్సిపల్ అధికారులకు, స్థానిక పోలీసులకు అబద్ధాలు చెప్పి వారిని ఉపయోగించుకోవడం విస్మయానికి గురి చేసిందన్నారు. స్థానికంగా ఉండే పలుకుబడిని ఉపయోగించుకొని ముగ్గురు వ్యక్తులు కోట్లు దండుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు, పోలీసులు కబ్జా దారులు చెప్పే తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా, న్యాయబద్ధంగా ప్లాట్ లను కొనుగోలు చేసిన యజమానులకు వాటిని అప్పగించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కాంగ్రెస్ పెద్దలు చెబుతున్న ప్రజాపాలన అంటుంటే స్థానికంగా ఉన్నటువంటి టిఆర్ఎస్ నాయకులు తన అనుచరులతో ప్లాట్ యజమానులను డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ ప్లాట్ కు సంబంధించిన యజమాని కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న స్థానిక ఎస్సై పోలీస్ స్టేషన్ కి రావాలి అంటూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన వాపోయారు. స్థానికంగా ఉన్నటువంటి కార్పొరేటర్ గతంలో చేసినటువంటి గోకుల్ నగర్ లేఅవుట్ లో కొన్ని ప్లాట్ లకు సంబంధించిన యజమానులు ఇక్కడ లేకపోవడంతో

అదే అదును చూసుకొని పోలీస్ శాఖతో కలిసి ప్లాటు కొనే వ్యక్తుల పై అక్రమ కేసులు బనాయిస్తూ డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పత్రిక సమావేశంలో బాధితుడు ఆవుల చందు, వేముల శ్రీనివాస్ సింగిశెట్టి బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాండ్ ఫ్రెష్‌మెన్ ఓరియంటేషన్ డే

**శేరిలింగంపల్లి, ఆగస్టు20 ప్రజాజ్యోతి):**

సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల మంగళవారం, 20 ఆగస్టు 2025న సీఎంఆర్ గ్రూప్ ఆడిటోరియంలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు,వారి తల్లిదండ్రుల కోసం ఓరియంటేషన్ డే%-%2కె 25ని నిర్వహించింది.ఈ కార్యక్రమం 2000 మందికి పైగా విద్యార్థులను వారి తల్లిదండ్రులతో స్వాగతించింది సీఎంఆర్ ఈసిలో వారి విద్యా ప్రయాణానికి నాంది పలికింది.ఈ కార్యక్రమం రిజిస్ట్రేషన్, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పి. సింగ్ విద్యా నియమాలపై సంక్షిప్త ప్రదర్శనలు, సీఈవో డాక్టర్ ఎం. అమ్రు పరీక్ష మార్గదర్శకాలు,డిపిఓ డాక్టర్ ఎం. విజయ్ కార్తీక్ శిక్షణ నియామకాలతో ప్రారంభమైంది. ప్రజ్వల కల్చరల్ క్లబ్ సాంస్కృతిక ప్రదర్శన,ఫోటోగ్రఫీ క్లబ్ ఆడియో-విజువల్ ప్రదర్శన వేడుకకు ఉత్సాహాన్నిచ్చింది.అధికారిక సెషన్‌కు దీపం వెలిగించడం,ప్రార్థన ద్వారా నాయకత్వం వహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. శ్రీనివాసుల రెడ్డి తన స్వాగత ప్రసంగంలో, విద్యార్థులు క్రమశిక్షణను కాపాడుకోవాలని, విద్యాపరమైన నైపుణ్యం కోసం కృషి చేయాలని మరియు వారి భవిష్యత్తును రూపొందించడానికి సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీశైలం రెడ్డి, పట్టుదల మరియు అంకితభావం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ద్వారా సమావేశానికి స్ఫూర్తినిచ్చారు, విద్యార్థులు పెద్ద కలలు కనేలా మరియు కళాశాల వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా ప్రోత్సహించారు. విద్యా వృద్ధి మరియు వ్యక్తిగత విలువలను పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఆయన హైలైట్ చేశారు. సిహెచ్. భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి,వినూత్న ఆలోచనలను అవలంబించడానికి మరింత ప్రేరణనిచ్చారు, రాబోయే నాలుగు సంవత్సరాలు వారి కెరీర్‌లు మరియు వ్యక్తిత్వానికి పునాది అవుతుందని నొక్కి చెప్పారు

.సీఎంఆర్ ఈసి వారి ఆలోచనలను వాస్తవంగా మార్చడానికి పుష్కలమైన అవకాశాలను అందిస్తుందని ఆయన వారికి గుర్తు చేశారు.ముఖ్య అతిథి, స్టూడెంట్ ట్రైబ్ సీఈవో శ్రీచరణ్ లక్కరాజు, కెరీర్ సంసిద్ధత,

నైపుణ్య అభివృద్ధి,నిరంతరం మారుతున్న ఉద్యోగ మార్కెట్‌లో అనుకూలతను కలిగి ఉండవలసిన అవసరంపై తన అంతర్దృష్టులను పంచుకుంటూ ప్రభావవంతమైన ప్రసంగం చేశారు.

ఆయన మాటలు విద్యార్థులు తమ వృద్ధికి మరియు భవిష్యత్తు విజయానికి బాధ్యత వహించేలా ప్రేరేపించాయి.

## సాంకేతిక సమాచార వ్యవస్థ స్థాపికుడికి ఘన నివాళి




**శేరిలింగంపల్లి, ఆగస్టు20 (ప్రజాజ్యోతి):** భారతమాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా 106 డివిజన్ రాజీవ్ గృహకల్ప స్థానిక యువత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి సేవలను స్మరించుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రతి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకొని రావడంలో రాజీవ్ గాంధీ కృషి ఫలితమని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ కీర్తి ప్రతిష్టలు స్థానికంగా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామెల్ కార్తీక్, మహిళా కాంగ్రెస్ నాయకులు జయ, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, విద్యార్థి విభాగం నాయకులు, కార్మిక సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరం గడికోట బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి





**మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని గడి కోట బోనాల పండుగ సందర్భంగా టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మైసమ్మ పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండే రాష్ట్రంలోని రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. బోనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై ఆ దేవతల దీవెనలు మెండుగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కూన యాదయ్య, శివ గంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,లాజర్, పోతర్ల తిరుపతయ్య, జంగయ్య, సుధాకర్,దంతజు నరసింహ చారి, హరికృష్ణ, నారాయణ, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహణ

**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి)** స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు భారతదేశాన్ని సాంకేతిక రంగంలో అభివృద్ధి పరిచిన దీరుడు దేశం కోసం ప్రాణాలను బలిదానం చేసిన త్యాగమూర్తి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఐ ఎన్ టి యుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయఅధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ జగదిరిగుట్ట మాజీ కౌన్సిలర్ కూడవరమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గుడఐలయ్య గౌడ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేమని ప్రపంచంలోనే ఐటీ రంగాన్ని భారత దేశానికి మొదటిగా పరిచయం చేసి ప్రపంచంలోనే భారతీయుల యువశక్తినిచాటిన వ్యక్తిఅన్నారు దేశం కోసం దేశ ప్రజల కోసం ఉగ్రవాదుల దాడిలో బలిదానమై దేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుట కోసం ప్రాణత్యాగం చేసిన రాజీవ్ గాంధీ త్యాగాన్ని ప్రజలు మరువలేరని యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించి



గ్రామాభివృద్ధి దేశ అభివృద్ధిగా భావించి పంచాయతీ రాజ్ లో అనేకమైన మార్పులు తీసుకొచ్చారు అన్నారు గాంధీ కుటుం బం అంటేనే దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబమని గుర్తు చేశారు కీర్తిశేషులు రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పేద ప్రజల గురించి పని చేస్తున్నారని పేద ప్రజల కోసం వేలాదిమందికి రాజీవ గృహకల్పాల్ కట్టి నివాస స్థలాలు కల్పించి మౌలిక వసతులు కల్పించింది కాంగ్రెస్ పార్టీ,,రేవంత్ రెడ్డి నాయకత్వన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలకాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ గారు రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా కాంగ్రెస్ నాయకులు జై మంగగారు లక్ష్మీ జయమ్మ సుశీలక్క సత్యలక్ష్మి ఐ బండి యాదగిరి దరిపెల్లియాదగిరి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మట్టి గణేషులను వాడదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**ప్రకృతి ప్రసాధించిన రంగులతో చెరువులకు పునర్జీవం చేద్దాం**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి)** హిందూ బంధువులందరూ ప్రతిష్టాత్మకంగా జరుపుకునే నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులను ప్రతిష్టించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.చెరువులను, ప్రకృతిని పరిరక్షించుకోవాలంటే రంగు రంగుల విఘ్నేశ్వరులకు స్వస్తి చెప్పి మట్టి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. ప్రకృతిని నువ్వు కాపాడితే – అది నిన్ను విలయం నుంచి కాపాడుతుందని కేఎల్ఆర్ అన్నారు.లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిని, నైపుణ్య శిక్షణను రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యార్థులకు అందిస్తూనే ప్రకృతి వనరులను ఎలా కాపాడుకోవాలని మా టీమ్ తెలియజేస్తుందని కిచ్చెన్న తెలిపారు.వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ, భక్తులు, యువకులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాలకు విద్యుత్ తీగలు, గుంతలను స్వామి ఊరేగింపులో పసిగట్టి ప్రాణాలు కాపాడుకోవాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు.

## జంగయ్య మరణం పార్టీకి తీరని లోటు

**సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా**



**యాచారం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** నల్లవెల్లిలో బుధవారం సిపిఎం శాఖ కార్యదర్శి ఎం ఐలయ్య సోదరుడు ఎం జంగయ్య అనారోగ్యంతో ఉంటూ మృతి చెందారు. ఆయన మృతిని తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా.. జంగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. జంగయ్య మరణించడం పార్టీకి, కుటుంబానికి తీరని లోటు అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం జంగయ్య తన వంతు కృషి చేశారని అన్నారు. ఆయన మరణంతో కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు ఉడుతల జంగయ్య, తావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత నాయకుడు ఎన్ ఎస్ రాజు పై దాడి, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు దళిత సంఘాలు డిమాండ్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి)** సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ భవనంలో దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ అధ్యక్షతన దళితుల ప్రజాసంఘాల ముఖ్యుల సమావేశం జరిగినది సమావేశంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయఅధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవి జె జేమ్స్ అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ ప్రధాన కార్యదర్శి వై బాలరాజు దళిత సంఘాల నాయకులు బుచ్చన్న సిద్ధన్న మాట్లాడుతూ దళితులపై దాడులు జరిగితే ఐక్యంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ మంగ రామచందర్ ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ నరసింహ కోశాధికారి జీజే రత్నం కాటన్ దేవయ్య బూర్గు రవి చైతన్య గట్టు అశోక్ మేకల బాలయ్య డేవిడ్ భుదాల భాస్కర్ మేకల సత్యనారాయణ వెంకటేష్ అంజి మైనార్టీ నాయకులు ఇస్మాయిల్ తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు భవనంలోనే సమావేశమై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మేడ్చల్ సిహెచ్ శంకర్ రెడ్డి సూరారం సిఐసుధీర్ కృష్ణ దాడి చేసిన వారిని అరెస్టు చేస్తానని హామీతో నిరసన రాలిని విరమించుకున్నారు భవనం వద్ద జరుగుతున్న గొడవలకు భవనం పక్కన ఉన్న ఆర్య వైన్స్ కారణమని భవనం వద్ద నుండి ఆర్య వైన్స్ తొలగించాలిదళితులు ఐక్యంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## పేదలకై పరితపించిన మహనీయుడు రాజీవ్ గాంధీ

**మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

**ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**

**ఆయన ఆశయ సాధనకై అంతా సమిష్టిగా కృషి చేయాలి**



**యాచారం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో అనారోగ్యంతో ఉన్నవారికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాజీవ్ గాంధీ అతిచిన్న వయసులో దేశానికి ప్రధాని కావడం గర్వకారణమన్నారు. ఐటీ రంగానికి పునాది వేసి ఐటీ రంగంలో, దేశంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి ఐటీ రంగానికి వన్నె తెచ్చిన మహనీయుడని గుర్తు చేశారు. పేద ప్రజల కొరకు పరితపించిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారి గడప చేరాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అన్నారు. కార్యక్రమములో ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్ , డీసీసీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ , డీసీసీ కార్యదర్శి ఉప్పల భాస్కర్, బిసి సెల్ మండల ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాశం జయప్రకాశ్, గ్రామశాఖా అధ్యక్షుడు రెడ్డి వెంకట్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భారత దేశంలో సంస్కరణలకు ఆద్యులు

# రాజీవ్ గాంధీ

**గాంధీ కుటుంబ పై బిజెపి చేస్తున్న కుటిల ప్రయత్నాలను తిప్పి కొట్టాలి**

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్.**




**కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలో గాంధీ కుటుంబం పై బిజెపి చేస్తున్న కుటిల రాజకీయ ప్రాప్తియాలను తిప్పి కొట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ పిలుపునిచ్చారు. స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ కి తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంతో పోటీ పడేలా దేశాన్ని నూతన పథంలో నడిపించేలా రాజీవ్ గాంధీ చేసిన కృషితో నేడు మనం అగ్రదేశాల సరసన నిలబడ్డాం అని అన్నారు. దూర దృష్టి గల నాయకులు రాజీవ్ గాంధీ అని, రాజకీయాల్లో యువత భాగస్వామ్యం కావాలని ఓటేసేందుకు కనీస వయసును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రస్తుతం ఏఐ రంగంలో దేశం దూసుకుపోతు ఒదంటే దానికి కారణం నాడు రాజీవ్ సాంకేతిక రంగానికి పెద్ద పీట వేయడమే అని, అన్ని రంగాల్లోనూ విజనరీతో భావితరాలకు రాజీవ్ గాంధీ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. భారతదేశ కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని, ప్రధాని పదవిని త్యాగం చేసిన సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఒకవైపు ఉంటే పదవుల కోసం ఎంతకైనా దిగజారే మోదీ అమిత్ షా మరో వైపు ఉన్నారని అన్నారు. పదవుల కోసం ఓట్లు చోరీ చేసే స్థాయికి బీజేపీకి దిగజారి పోయిందని అన్నారు.ఓట్ల చోరీతో మూడోసారి గద్దెనెక్కిన మోడీకి రాహుల్ గాంధీకి పోలిక ఏంటని అడుగుతున్నా? ప్రధాని పదవిని తృణప్రాయంగా వదులుకున్న నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అని తెలిపారు. నెహ్రూ లేగసిని మరిపించే ప్రయత్నం బీజేపీ నేతలు చేస్తున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజమైన కాంగ్రెస్ వాది కాదని..తమ వారని చేసుకునే ప్రయత్నం బీజేపీ చేస్తోందని, బీజేపీ కుట్రలను తిప్పి కొట్టల్సిన అవసరం యువతపై ఉందని, చరిత్ర తెలుసుకోవాలని యువతరానికి గొల్ల జాన్ విజ్ఞప్తి చేశారు.

## గ్రామపంచాయతీ తరపున ఎంపీడీవో కిష్టయ్య ఆర్థిక సహాయం



**కేశంపేట ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

కేశంపేట మండల పరిధిలోని సంగం గ్రామంలో పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న జోగన్న గూడెం రమేష్ అకస్మికంగా మృతి చెందాడు విషయం తెలుసుకున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిష్టయ్య మరియు గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి దహన సంస్కరణలకు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందించారని అని తెలిపారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ఆటో కార్మికులకిచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

**చేవెళ్ల మండల ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక.**




**చేవెళ్ల ఆగష్టు 20(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో బుధవారం ఆటో కార్మికుల సమస్యలు తెలుసుకు నేందుకు సమావేశమయ్యారు. చేవెళ్ల నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆదాయం లేక ఆటో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఫ్రీ బస్సు ప్రయాణం మొదలయ్యాక ఆటో కార్మికులకు ఇల్లుగడవడం గగనమైందన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఆటో కార్మికులకు ఏ సమస్య ఉన్న సిఐటియు ఎర్రజెండా వారికి అండగా ఉంటుందని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు.

**చేవెళ్ల మండల నూతన ఆటో యూనియన్ అధ్యక్షునిగా రమేష్**

ప్రధాన కార్యదర్శిగా నవాజ్, కోశాధికారిగా శ్రీశైలం, ఉపాధ్యక్షునిగా హుస్సేన్, బాబ్జాని ఖాదర్, అంజద్, సహాయ కార్యదర్శులు మహేందర్ రమేష్ జంగయ్య సత్తయ్య ఎన్నిక కాగా కమిటీ సభ్యులుగా వెంకట్ రాములు అంజయ్య రత్నయ్య గౌస్ అక్బర్ కిష్టయ్య పాషా సమాజ్ నర్సింలు మాణిక్యం తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## నాణ్యతతో కూడిన సేవలు అందిస్తూ కస్టమర్ల మన్ననలు అందుకోవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** కస్టమర్లకు నాణ్యతతో కూడిన సేవలను అందిస్తూ వారి నమ్మకాన్ని చురగొనాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. బుధవారం కొత్తపేటలో నల భీమా రెస్టారెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి రెస్టారెంట్ నిర్వాహకులు నీళ్ల.లింగ స్వామి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, కృష్ణ చైతన్య, విజయ భాస్కర్ రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేట పరిసర ప్రాంతాల్లో మాంసాహార ప్రియుల కోసం నల బీమా రెస్టారెంట్ ప్రారంభించడం అభినందనీయం అన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ కస్టమర్లు ఒక్కసారి తమ రెస్టారెంట్ కు వచ్చి నాణ్యత రుచులను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ గౌడ్,టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె రవి గౌడ్, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య,ఓబిళ్ళ కాంట్రాక్టర్స్ ఎం.కార్తీక్ గౌడ్, వద్దిపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలపై రావిరాలలో సమావేశం నిర్వహించనున్న ఆదిబట్ల పోలీసులు

**గ్రామస్తులు పాల్గొని విజవంతం చేయాలి**




**మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి)** వినాయక ఉత్సవాలపై రావిరాల గ్రామం రామలక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ సమావేశం నిర్వహించడం జరిగిందని ఆదిబట్ల పోలీసులు తెలిపారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ నిబంధన గురించి వినాయక మండపాల నిర్వహించే వారికి తెలియజేయడానికి పోలీసులు సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో పండుగలు ఉత్సవాలు సామరస్యమ ంగా జరుపుకొనుట,యువతను గంజాయి వంటి మత్తు పదార్థములకు దూరంగా ఉండడం సైబర్ క్రైమ్ నేరముల గురించి అవగాహన కల్పించుటకు గ్రామస్తులతో చర్చించి వారికి మంచి చెడు విషయాలు తెలియజేయడానికి సమావేశ నిర్వహిస్తున్నట్లు ఆదిభట్ల పోలీసులు తెలిపారు. ఈ సమావేశానికి రావిరాల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పోలీసులు కోరారు.

## ఎస్ఐ రినీ అన్వేషికి గౌరవ డాక్టరేట్

**అందజేసిన ఇస్రో చైర్మన్ డా.వి.నారాయణన్, ఓయూ వైస్ చాన్స్లర్ ప్రొ.ఎం.కుమార్**



**హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ అభివృద్ధిలో సస్టెయినబుల్ డెవలప్మెంట్ గోల్స్ పాత్ర, ఒక అన్వేషణాత్మక అధ్యయనాన్ని ప్రొఫెసర్ కె.నరేందర్ పర్యవేక్షణలో డాక్టరేట్ థీసిస్ పూర్తిచేసిన ఎస్ఐ రినీ అన్వేషి ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) 84 వ స్నాతకోత్సవం సందర్బంగా ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. తన పరిశోధనా కృషికి గాను ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, ఓయూ వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ తదితర విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యా ప్రతిభను, పరిశోధనా విజయాలను ఘనంగా ఆవిష్కరించిచిన ఈ వేడుకలకు తెలంగాణ గవర్నర్, ఉస్మానియా యూనివర్శిటీ చాన్స్లర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గల పండితులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం సంప్రదాయాన్ని ప్రతిబింబించింది. సస్టెయినబిలిటీ, సమగ్ర వృద్ధి రంగాల్లో విద్యావంతులు మరింతగా కృషి చేయాలని అతిథులు సూచించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన వనస్థలిపురం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ నాంపల్లి కార్యాలయం లో నిర్వహించిన సమీక్ష సమావేశ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరయ్యారు అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు

# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

**రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ త్రీ కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి**



**మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా కలం)** తెలంగాణ యువత డ్రగ్స్ కి మద్యపానానికి అలవాటు కాకూడదని స్కూలు అయిపోయిన వెంటనే గ్రౌండ్లకు పరుగులు తీయాలని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ముందు సాగాలని కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో మద్యపానాన్ని మానండి క్రీడలకు ప్రోత్సాహంగా రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ 3 కే రన్ మాజీ ప్రధాని రాహుల్ గాంధీ జయంతి సందర్భంగా త్రీ కే రన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ శివసేనా రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి



కొత్తపేట్ ఓమ్ని హాస్పిటల్ నుండి ఇండోర్ స్టేడియం వరకు రన్ వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, శంకర్ యాదవ్, గణేష్ రెడ్డి,

ధనరాజ్ గౌడ్,,క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీల డైరెక్టర్లు, మహిళా, సేవాదళ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం

**ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్**



**చేవెళ్ల ఆగస్టు 20(ప్రజా జ్యోతి):** విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తు విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం నిర్వహిస్తోందని ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ (ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) అని, విద్యార్థులు ఎస్ఎఫ్ఐలో సభ్యత్వం తీసుకోవాలని చేవెళ్ల ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శి ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం నినాదాలతో 1970లో ఏర్పడిందన్నారు. నిరంతరం విద్యారంగం, విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ ఎక్కడికక్కడ సమస్యల పరిష్కారం వెన్నెముకై నిలుస్తున్న సంఘం అన్నారు. నిరంతరం విద్యార్థుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘంలో సభ్యులుగా చేరాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకోవడం అంటే కేవలం ఒక సంస్థలో చేరడం మాత్రమే కాదనీ, ఒక ఉద్యమంలో భాగమై, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయడమేనన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతో మంది విద్యార్థులు నాయకత్వ లక్షణాలను మెరుగుపర్చుకోవడమే కాకుండా, రాజకీయంగా ఎదిగినవారు ఎందరో ఉన్నారన్న విషయం గుర్తు చేశారు. చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు రేష్వంత్, డివిజన్ నాయకులు మాల చందు, రాము, ఇర్ఫాన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ శ్వేత హెల్త్ కేర్ డయాగ్నస్టిక్ సెంటర్ డాక్టర్ పై కేసు నమోదు




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 20(ప్రజా జ్యోతి)** వైద్యశాఖ అధికారుల ఎలాంటి అనుమతులు లేకుండా అల్లోపతి వైద్యం అందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ డాక్టర్లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ ఆఫీసర్స్ కొరడా జలిపిస్తున్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ లో డాక్టర్ శ్వేత హెల్త్ కేర్ సెంటర్ నిర్వహిస్తున్న డాక్టర్ రాజేష్ కుమార్ పై హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదయింది. డాక్టర్ రాజేష్ కుమార్ ఎంబీబీఎస్ అర్హత లేకుండా అల్లోపతి వైద్యం అందిస్తున్నారని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ ఆఫీసర్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. 2025 ఏప్రిల్ నెల 13న విజిలెన్స్ అధికారి హయత్ నగర్ లోని డాక్టర్ శ్వేత హెల్త్ కేర్ డయాగ్నొస్టిక్ సెంటర్ కు వెళ్లి రోగిలాగా నటించారు, ఆ సమయంలో డాక్టర్ అల్లోపతి మందులను సూచించారని, బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ( బిహెచ్ఎంఎస్) డిగ్రీని ఆయుష్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ చూపించే కన్సల్టేషన్ ఫైల్ ను సమర్పించారు. ఇది ఆధునిక వైద్యంతో తప్పుదారి పట్టించే విధంగా ముడిపడి ఉన్నదని ధ్రువీకరణ తర్వాత ఏపీఎంసీ / ఎఫ్ఎంఆర్ /9630 నెంబర్ అతని ఆయుష్ రిజిస్ట్రేషన్ తో సంబంధం కలిగి ఉందని, ఏదైనా ఎంబిబిఎస్ అర్హతతో సంబంధం లేదని తద్వారా అతను ఆధునిక వైద్యం అభ్యసించడానికి వీలు కల్పిస్తుందని కనుక్కోబడింది. డాక్టర్ రాజేష్ కుమార్ ఎం కూడా నెంబర్ తప్పుగా ముద్రించడం పొరపాటు అని పేర్కొన్నారు. ఇలాంటి అనధికార పద్ధతుల కోసం 2024 సంవత్సరంలో పోలీసు టాస్క్ ఫోర్స్ నిర్వహించిన మునుపటి దర్యాప్తులో పాల్గొన్నారు. ఈ ప్రవర్తన జాతీయ వైద్య కమిషన్ ( ఎన్ఎంసి) చట్టం 2019 యొక్క ఉల్లంఘన గా పరికనించబడుతుంది. ఇది ఎంబిబిఎస్ అర్హత లేని వ్యక్తులు ఆధునిక వైద్యం అభ్యసించడానికి నిషేది స్తుంది. డాక్టర్ రాజేష్ కుమార్ చట్టవిరుద్ధంగా అల్లోపతి మందులను సూచించడం ఇంజక్షన్లు ఇవ్వడం అవసరమైన అర్హతలు లేకుండా అల్లోపతి వైద్యుడిగా ప్రాక్టీస్ చేయడం చేస్తున్నారు, ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నియమాలు (2013) లోని నియమం8(2)(9), ఎన్ ఎం సి చట్టం 2019లోని సెక్షన్లు 22 మరియు 34, బిఎన్ఎస్ చట్టంలోని సెక్షన్లు 318, 319. ఎంబిబిఎస్ అర్హత లేకుండా రోగులకు వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హయత్ నగర్ లోని డాక్టర్ శ్వేతా హెల్త్ కేర్ సెంటర్ డాక్టర్ ఎం రాజేష్ కుమార్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు.

ఎంబిబిఎస్ డాక్టర్లుగా చలామణి అవుతూ రోగులకు నకిలీ వైద్యం అందిస్తున్న నకిలీ డాక్టర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా నేతాజీ నగర్‌లో దోమల నివారణ కార్యక్రమం




## బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ 20 ఈఎఫ్ఏ విశ్వప్రసాద్ సిబ్బంది యాదగిరి రాకేష్ నాగేష్ మహేష్ రత్నం కాలనీవాసుల సమక్షంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా డెంగ్యూ ఇతర విషజ్వరాలు ఎలా వస్తాయి వాటిని రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కాలనీవాసులకు అవగాహన కల్పించారు. బేరి రామచంద్ర యాదవ్ ఈ ఎఫ్ ఏ విశ్వప్రసాద్. ప్రతి ఒక్కరూ దోమల బారిన పడకుండా అవగాహన కలిగి ఉండి వారానికి ఒకసారి ఫ్రైడే డ్రై డేను పాటించాలని సూచించారు. దోమల నివారణ కి కాలనీ లోని ప్రతి కుటుంబం తగిన చర్యలు తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు

# జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఆలేఖ్య

**విద్యార్థినిని ప్రశంసించిన హెచ్ఎం నర్సింహ్మ**

**జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం గర్వకారణం**

**పూణేలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్న అలేఖ్య**

**రాష్ట్రస్థాయి వాలీబాల్ బాలికల విభాగంలో బహుమతి**



**యాచారం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** నిరంతర సాధనా పట్టుదలతో చేసిన కృషి వల్లే విజయ తీరాలకు చేరుకుంటారని జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన అలేఖ్య నిరూపించింది. ఎస్జీఫ్ ఆధ్వర్యంలో గురుకుల విద్యాపీఠ్ లో అండర్ 15 రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ క్రీడా స్తాయి పోటీలు నిర్వహించారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ బాలికల విభాగంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో యాచారం జడ్పీ హైస్కూల్ పదవ తరగతికి చెందిన నేనావత్ అలేఖ్య.. తన అసాధారణమైన క్రీడా ప్రతిభను కనబరచడంతో జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో అలేఖ్యను ప్రశంసిస్తూ అభినందిస్తూ పాఠశాల హెచ్ఎం నరసింహ రాష్ట్రస్థాయిలో గెలపొందిన ఆమెకు బహుమతిని బహుకరించారు. అలేఖ్య క్రీడల్లో అద్బుత నైపుణ్యం చూపడం తమ పాఠశాలకు గర్వకారణమని హెచ్ఎం అన్నారు. జాతీయ స్థాయిలో తనదైన క్రీడా నైపుణ్యాలతో సత్తా చాటి విజయ దుందుభి మోగించాలన్నారు.

ఈ నెల 25న (బాలేవాడి)పూణేలో జరుగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలలో అలేఖ్య పాల్గొననుందని పిడీ మల్లేశ్ తెలిపారు. అలేఖ్య జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం హర్షనీయమని టీచర్లంతా సంతోషం వ్యక్తం చేశారు. ఆనంద్ జోసెఫ్, గోవర్ధన చారి, సీతారామ్, వెంకటరెడ్డి పలువురు టీచర్లు పాల్గొన్నారు.